కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 24, జూన్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ




# భట్టి పాదయాత్ర @100 డేస్

- భట్టి పాదయాత్రకు వంద రోజులు పూర్తి
- ఉప్పలపాడులో కేక్ కట్ చేసిన మంత్రి దామోదర్ రెడ్డి
- భట్టి విక్రమార్కను అభినందించిన మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్
- వంద రోజులు పాదయాత్ర పూర్తి చేసుకున్న సిఎల్పీ నేతకు పలువురి శుభాకాంక్షలు

కెరటం న్యూస్, ప్రత్యేక ప్రతినిధి

తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని సీఎల్పీ నేత, జన నాయకుడు భట్టి విక్రమార్క ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నేటితో వంద రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండలం ఉప్పలపాడులో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు.




మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కేక్ కట్ చేసి పాదయాత్ర రథసారథి భట్టి విక్రమార్కకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మాజీ మంత్రి సంభానీ చంద్రశేఖర్ ఖమ్మం నుంచి పార్టీ అనుచర గణంతో ఉప్పలపాడు గ్రామానికి మిగతా 2లో..

## ఉచిత న్యాయసేవలను సమర్థవంతంగా అందించాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీఎస్.జగ్జీవన్‌కుమార్

ఖమ్మం, జూన్ 23-కెరటం న్యూస్:

ఉచిత న్యాయసేవలను సమర్థవంతంగా అందించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ఎస్. జగ్జీవన్‌కుమార్ పిలుపునిచ్చారు. క్రిమినల్ కేసుల్లో ఉచిత న్యాయ సహాయం అందించడానికి గాను ఏర్పాటు చేసిన నూతన వ్యవస్థ "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం"ను జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన గదులను న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులతో కలిసి శుక్రవారంప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. అంతకు ముందు తెలంగాణ హైకోర్టులో నిర్వహించిన 17 జిల్లాల లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కార్యాలయాలను హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ పి.నవీన్‌రావు, జస్టిస్ బి.విజయసేనారెడ్డిలు హైకోర్టులో ఈ కార్యాలయాలను ప్రారంభించగా 17 జిల్లాలలో ఆయా జిల్లాల న్యాయమూర్తులు ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమాన్ని న్యాయసేవాసదన్ సమావేశ మందిరంలో దృశ్య మాధ్యమం ద్వారా న్యాయమూర్తులు, న్యాయవాదులు వీక్షించారు. ఖమ్మంలో డిఫెన్స్ కౌన్సిల్‌గా నియమితులయిన న్యాయవాదులు ఎం.హనుమంతరావు, ఎం.వలరాజు, టి.శ్రీనులను న్యాయమూర్తి అభినందించారు. ఈ సందర్భంగా న్యాయసేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా మిగతా 2లో..



## ఉత్తమ్ కుమార్ రెడ్డిపై తప్పుడు ప్రచారం సిగ్గుచేటు

- మీ కుట్రలను ప్రజలు నమ్మరు
- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఫైర్

కెరటం న్యూస్, ప్రత్యేక ప్రతినిధి

నల్లగొండ పార్లమెంటు సభ్యులు పీసీసీ మాజీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పార్టీ మారుతారంటూ జరుగుతున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. ఉత్తం కుమార్ రెడ్డి పార్టీ మారతారంటూ కాంగ్రెస్‌ను బలహీనపరిచే కుట్రధారులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని అయన అన్నారు. కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో బలహీనపరచాలన్న కుట్రలో భాగంగానే బిఆర్ఎస్, బిజెపి కలిసి ఆడుతున్న నాటకంలో ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియాను గుప్పిట్లో పెట్టుకుని కాంగ్రెస్ నాయకుల పై తప్పుడు కథనాలు ప్రసారం చేయిస్తున్నాయని అన్నారు. పేరు చెప్పుకోవడానికి కూడా ధైర్యం లేనటువంటి వారు సోషల్ మిగతా 2లో..

## బీఆర్ఎస్‌లో లేరనే మువ్వాపై కక్ష సాధింపు చర్యలు

- రైతుల కోసం చేసిన సంక్షేమ కార్యక్రమాలన్నింటిలోనూ అక్రమాలు జరిగాయని తప్పుడు కేసులు బనాయింపు
- కోర్టుల నుంచి స్టే వచ్చినా ఇంకో రకమైన తప్పుడు కేసుల్లో ఇరికించాలనే ధోరణి
- తీరు మార్చుకోకపోతే రాబోవు రోజుల్లో పరాభవం తప్పదు
- 123వ మహాజన సభలో ప్రస్తుత ఛైర్మన్, ప్రభుత్వానికి డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య హెచ్చరిక

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

బీఆర్ఎస్ పార్టీలో లేరనే దురుదేశ్యంతో మాజీ డీసీసీబీ ఛైర్మన్ మువ్వా విజయబాబుపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య మిగతా 2లో..



# @100 డేస్ భట్టి పాదయాత్ర

(మొదటి పేజీ తరువాయి..)

చేరుకొని భట్టి విక్రమార్క ను పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. వంద రోజులు పాదయాత్ర పూర్తి చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య ఈ సందర్భంగా భట్టి విక్రమార్కను కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి, సూర్యాపేట డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న, హనుమకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గం కోఆర్డినేటర్ నెమిండ్ల శ్రీనివాస్, ఓయూ జేఏసీ నేతలు లోకేష్ యాదవ్, విజయ్ కుమార్, పీసీసీ సభ్యులు ఏసుపాదం, దైద రవీందర్ గాలి బాలాజీ ఫక్రుద్దీన్ వేదాసు శ్రీధర్ కేతేపల్లి పార్టీ మండల అధ్యక్షులు శ్రీను, ఎంపీపీ శేఖర్, పిఎసిఎస్ చైర్మన్ బోల్ల వెంకట్ రెడ్డి, సర్పంచి దుర్గం శశికళ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 100వ రోజు శుక్రవారం నాడు కేతపల్లి మండల కేంద్రం నుంచి చీకటి గూడెం ఉప్పలపాడు భాగ్యనగరం కొప్పోలు గ్రామం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారం మార్గాలను తెలియజేస్తూ నైరాశ్యంలో ఉన్న ప్రజలకు భరోసా ఇస్తూ భట్టి విక్రమార్క తన పాదయాత్రను ముందుకు కొనసాగించారు.



## బీఆర్ఎస్‌లో లేరనే మువ్వాపై కక్ష సాధింపు చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

పేర్కొన్నారు. డీసీసీబీ 123వ మహా జన సభ సందర్భంగా శుక్రవారం ఖమ్మం నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే.... 2005 నుంచి డీసీసీబీ పాలకవర్గంలో పనిచేస్తూ వస్తున్నాను. కానీ 2020 ఫిబ్రవరిలో ఏర్పాటు అయిన ప్రస్తుత పాలవర్గ పని తీరు బ్యాంకుల ప్రతిష్ట దెబ్బతీసే విధంగా ఉంది. 2013 నుంచి 2018 వరకు డీసీసీబీ చైర్మన్ గా మువ్వా విజయబాబు కొనసాగిన సమయంలో నేను కూడా డైరెక్టర్ గా ఉన్నాను. అప్పుడు జరిగిన అన్ని నిర్ణయాలు బోర్డు యొక్క ఆమోదంతోనే జరిగాయి. ఆ సమయంలో నూతన బ్యాంకులను ఏర్పాటు చేయడం, డిపాజిట్లను రెట్టింపు చేయించడం, రైతులకు సహాయకారిగా ఉండాలనే సద్దుదేశ్యంతో రైతు సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం, చనిపోయిన రైతు కుటుంబానికి తక్షణ సాయంగా రూ.10వేలను అందజేయడం, అతి తక్కువ ఖర్చులో వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో రైతుల కోసం ప్రత్యేకంగా ఆసుపత్రి నిర్మించడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. కానీ వీటన్నింటిని పక్కనబెట్టి కొంతమందికి అక్రమ పద్దతిలో రుణాలివ్వడం జరిగిందని పేర్కొంటూ మువ్వా పై అక్రమ కేసులు పెట్టారు. వాస్తవానికి బోర్డు పాలసీలను మాత్రమే నిర్ణయిస్తుంది. ఆ పాలసీలకు అనుగుణంగా అధికారులు, సిబ్బంది పనిచేయాల్సి ఉంటుంది. 21 మంది అక్రమంగా రుణాలు పొందిన మాట వాస్తవమే అయినప్పటికీ అందులో ఛైర్మన్ తప్పిదం కానీ పాలకవర్గం తప్పిదం కానీ ఏమి ఉండదు. కేవలం బ్యాంకు డాక్యుమెంట్లు, షూరిటీలు తదితర అంశాలను పరిశీలించి రుణాలు మంజూరు చేయడంలో కీలకంగా వ్యవహరించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. కానీ వారు చేసిన తప్పిదాన్ని కూడా మువ్వాపై నెట్టే ప్రయత్నం చేస్తూ కేసులు పెట్టారు. ఈ నేపథ్యంలో చట్ట ప్రకారంగా మువ్వా కోర్టు కు వెళ్లి స్టే పొందడం జరిగింది. అయినప్పటికీ ఇంకో రకమైన తప్పుడు కేసుల్లో ఇరికించాలనే ధోరణితో కేసును సీఐడీకి బదిలీ చేశారు. నూతన బ్రాంచీల ఏర్పాటు, గోద్రెజ్ కంపెనీ లాకర్లు ఏర్పాటు చేయడం, కాలానికనుగుణంగా కంప్యూటరైజేషన్ తో బ్యాంకులను అభివృద్ధి పథంలో నిబంధనల ప్రకారమే తీసుకువెళ్లినా వీటిల్లోనూ తప్పిదాలు జరిగాయని పేర్కొంటూ అస్సలు సంబంధమే లేని వ్యక్తులను ఇందులో భాగస్వామ్యులను చేసి వారి ద్వారా మువ్వా పై తప్పుడు కేసులు పెట్టించి అరెస్ట్ చేయించే ప్రయత్నం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది. వాస్తవానికి బ్యాంకుకు సంబంధించి ఏ కార్యక్రమం జరిగిన దానికి బోర్డు ఆమోదం ఉంటుంది. దాంతో పాటు ప్రతి సంవత్సరం ఆడిట్ కూడా ఉంటుంది. కానీ అవేమి పట్టనట్లుగా తమ ప్రభుత్వానికి మేమంతా వ్యతిరేకంగా ఉన్నామనే దురుదేశ్యంతో మువ్వా పై అక్రమ కేసులను బనాయించి అరెస్ట్ చేయించే ప్రయత్నం జరుగుతుంది. అదేవిధంగా నాన్ అగ్రికల్చర్ నుంచి డైరెక్టర్ గా కొనసాగుతున్న మేకల మల్లిబాబు యాదవ్ కు అన్ని అర్హతలు ఉన్నప్పటికి అనర్హత వేటు వేస్తూ నోటీసులు జారీచేయడం ఎంతవరకు సమంజసం. ఇందుకు సంబంధించి కూడా ట్రిబ్యునల్ కు వెళ్లి స్టే తీసుకోవడం జరిగింది. రిజర్వు బ్యాంకు నిబంధనల మేరకు కొనసాగుతున్న డీసీసీబీ బ్యాంకు ప్రతిష్ట రాష్ట్ర ప్రభుత్వం అనైతిక చర్యల వల్ల దిగజారుతుంది. ఇప్పటికే ఈ బ్యాంకు ద్వారా జిల్లాలో లక్షా 30వేల మందికి పైగా రుణాలు పొంది ఉన్నారు. రూ.1100కోట్లకు పైగా డిపాజిట్ చేయబడి ఉంది. కానీ ప్రస్తుత ఛైర్మన్, ప్రభుత్వ చర్యల వల్ల బ్యాంకు ప్రతిష్ట దిగజారే అవకాశం ఉంది. డిపాజిట్లు కూడా కోల్పోయే అవకాశం ఉంది. ఈ రకమైన ధోరణిని మానుకోకపోతే రాబోయే రోజుల్లో మా ప్రభుత్వం వస్తుంది. దానిని ఆసరాగా చేసుకుని మీ పైన కూడా ఇదే రకమైన ధోరణిని మేమూ అవలంభించవల్సి వస్తుందని ప్రస్తుత ఛైర్మన్, రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ తుళ్లూరి బ్రహ్మయ్య తన ప్రసంగాన్ని ముగించారు.

## ఉచిత న్యాయసేవలను సమర్థవంతంగా అందించాలి

(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడుతూ ఇదివరకు ప్రతి మెజిస్ట్రేట్ కోర్టులో న్యాయసేవలు అందించిన ఉచిత న్యాయ సహాయ న్యాయవాదులకు బదులుగా ఈ డిఫెన్స్ న్యాయవాధులు ఖమ్మం లోని అన్ని క్రిమినల్ కోర్టులలో అవసరమైన మరియు అర్హుల్కైన ముద్దాయిలకు ఉచిత న్యాయసహాయం అందిస్తారని వారు వివరించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎం.అర్చనా కుమారి, డి.రాంప్రసాదరావు, కె.ఆశారాణి, కె.దీప, వి.మాధవి, ఆర్.శాంతిలత, టి.గోపికా నాగ శ్రావ్య, సీనియర్ న్యాయవాదులు జహీర్ అలి, పోట్ల మాధవరావు, ఎం.మురళీదర్‌రావు, హెచ్.శ్రీరామారావు, వి.కృష్ణమూర్తి, ఎం.నిరంజన్‌రెడ్డి, బార్ అసోసియోషన్ అధ్యక్షులు దిరిశాల కృష్ణారావు, బార్ కార్యవర్గం మాదిరాజు లక్ష్మీనారాయణ, మన్నెపల్లి బసవయ్య, విజయరాఘవ, జె.ప్రవీణ్‌కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కృష్ణమోహన్, శంకర్, జిల్లా కోర్టు పరిపాలనాధికారి ఎ.సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ్ కుమార్ రెడ్డిపై తప్పుడు ప్రచారం సిగ్గుచేటు

(మొదటి పేజీ తరువాయి..)

మీడియాలో పోస్ట్ చేసే వార్తలను బాధ్యత కలిగిన మీడియా సంస్థలు వాటిని ప్రసారం చేయడం దురదృష్టకరమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలను నలిపివేస్తున్న క్రమంలో పార్టీ అధ్యక్షుడిగా ఏడు సంవత్సరాల పాటు నిటారుగా నిలబడి కాంగ్రెస్ పార్టీ ని రాష్ట్రంలో కాపాడిన నేత ఉత్తంకుమార్ రెడ్డి అని కొనియాడారు. కర్ణాటక ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్న బలమైన సంకేతాలు ఉండటంతో బిఆర్ఎస్, బిజెపి కాంగ్రెస్ ను బలహీనపరిచే కుట్రలో భాగమే ఇలాంటి అసత్య ప్రచారమని అన్నారు. మీడియా యజమాన్యాలు ఇలాంటి వార్తలు రాసే సమయంలో సంబంధిత నాయకుల వివరణ అడిగి తెలుసుకుని నిర్ధారించిన తర్వాత ప్రసారం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని భట్టి విక్రమార్క అన్నారు.



## పొంగులేటి బహారంగసభను జయప్రదం చేద్దాం

■ బానోతు విజయా భాయి, బొర్రా రాజశేఖర్

కారేపల్లి, కెరటం న్యూస్: స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పొంగులేటి అభిమానుల సమావేశం జరిగింది. జూన్ 1 .2 తేదీలో రాహుల్ గాంధీ సమక్షంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి నాయకత్వం లో కాంగ్రెస్‌లో చేరుటకు జనసమీకరణ కు ఏర్పాటు చేసిన సమావేశంలో భా విజయా భాయి, బొర్రా రాజశేఖర్ ప్రసంగిస్తూ మండలంలో పెద్దయెత్తున సభకు ప్రజలను కదిలించాలి అని కోరారు కార్యక్రమం లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుమ్మా రోశయ్య తో పాటు మండలం నలు మూలాల నుండి నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరయ్యారు.





## కాంగ్రెస్ మండలాధ్యక్షురాలుగా వీసాల ఛాయదేవి

**కారేపల్లి, జూన్23, కెరటం న్యూస్**



మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా కారేపల్లి మండల పరిధిలోని గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన వీసాల ఛాయదేవి నియామక పత్రం అందుకున్నారు.శుక్రవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పగడాల మంజుల ఆధ్వర్యంలో ఈసాల ఛాయాదేవికి నియామక పత్రాన్ని అంద చేశారు.ఈ సందర్భంగా వీసాల శాయదేవి మాట్లాడుతూ కారేపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయపదాన నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, ధారావత్ బద్రునాయక్,వీ సాల వెంకటేశ్వర్లు, గడ్డం వెంకటేశ్వర్లు, సురేందర్ మనయర్, ఓం ప్రకాష్ బూబ్, పోలగాని శ్రీనివాసరావు,గుండ్ల జగన్నాథం పాల్గొన్నారు.

## విద్యా కుసుమాన్ని ఆదుకుందాం

**ఎర్రుపాలెం, కెరటం న్యూస్ :** మండల పరిధిలోని గుంటుపల్లి గోపవరం గ్రామానికి చెందిన మోదుగు సాధన చిన్న తనంలో నే తల్లిని కోల్పోయి,కడు పేదరికంలో విద్యను కొనసాగిస్తూ ఇంటర్ లో 947 మార్కులు సాధించడమే కాకుండా, జాతీయస్థాయిలో నిర్వహించిన నీట్(మెడిసిన్) ప్రవేశ పరీక్ష లో అర్హత సాధించడమే కాకుండా, తెలంగాణలో ఎంసెట్‌లో మెడిసిన్ విభాగంలో 3,506 ర్యాంకు సాధించి అందరి ప్రశంసలు అందుకుంటుంది. చిన్న తనం నుండి తాత, నాయనమ్మలే ఆమె ఆలనాపాలన చూసుకుంటున్నారు.వారికి సెంటు భూమి లేకపోయినప్పటికీ,కూలీ పనిచేసుకుంటూ సాధనను చదివిస్తున్నారు. సాధన సోదరి సంధ్య కూడా పదవ తరగతిలో 9.8 గ్రేడ్ సాధించింది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో ఆమె ఉన్నత విద్యకు దూరం అయింది. సాధన ఎర్రుపాలెం లోని గురుకుల పాఠశాలలో పదవ తరగతి, ఖమ్మంలోని గురుకుల విద్యాలయంలో ఇంటర్ చదివింది. తాను మెడిసిన్ పూర్తి చేసి, న్యూరాలజిస్ట్ అయి, తన లాంటి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు, తన చదువుకు ప్రభుత్వం సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేస్తున్నారు. సాధన వంటి మంచి ప్రతిభ కల్గిన విద్యార్థులను మరింత ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని జేవివి ప్రతినిధి యం.రాం ప్రదీప్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు.



# భట్టికి పెరుగుతున్న ప్రజా మద్దతు

- **తాజాగా మాజీ మావోయిస్టుల సంఘీభావం**
- **పలు కీలక అంశాలపై హామీ ఇచ్చిన సీఎల్పీ నేత**

**పాదయాత్ర నుండి ప్రత్యేక ప్రతినిధి**



సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నేటికీ వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్తర తెలంగాణలోని మాజీ మావోయిస్టులు హరి భూషణ్ సునీత, సాయిరెడ్డి, రేణుక, మంజుల తదితరుల ఆధ్వర్యంలో 90 మంది నకరికల్లు నియోజకవర్గం కేతపల్లి మండలం ఉప్పలపాడు గ్రామానికి వచ్చి సంఘీభావం తెలిపి పాదయాత్రలకు మద్దతు ప్రకటించారు. తెలంగాణ సమాజం బాగుపడాలని మాజీ మావోయిస్టులు చేసిన సూచనలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కచ్చితంగా తూ.చ తప్పకుండా అమలు చేస్తామని ప్రకటించారు. ఉత్తర తెలంగాణ నుంచి వచ్చినటువంటి మాజీ మావోయిస్టులు 12 అంశాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అందులో ఉన్న అంశాలన్నీ ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ప్రజల నుంచి నాకు వచ్చిన వినతులే ఉన్నాయని ఆయన అన్నారు. ధరణి సాఫ్ట్వేర్ సరి చేస్తాం. ధరణిలో కాస్తు కాలాన్ని పునరుద్ధరణ చేసి గత ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేసిన భూములను టిఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న వాటిని తిరిగి వెనక్కి తీసుకొని సంబంధిత బాధితులకు చట్టబద్ధంగా తిరిగి హక్కులు కల్పిస్తామన్నారు. అడవి ఆదివాసుల ఇల్లు. అడవిపై ఆదివాసులకు పూర్తి హక్కులు కల్పించడమే కాకుండా సోనియా గాంధీ గారు తీసుకొచ్చిన ఫారెస్ట్ రైట్ యాక్ట్ తూ.చ తప్పకుండా అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్రామాల్లో విచ్చలవిడిగా ఉన్న బెల్ట్ షాపులన్నింటిని పూర్తిగా ఎత్తివేస్తాం. రాష్ట్రంలో పబ్స్, డ్రగ్స్ లేకుండా సమూలంగా నిర్మూలన చేస్తామని ప్రకటించారు. కేజీ నుండి పేజీ వరకు ఉచిత విద్య విధానాన్ని రూపొందించి భౌతిక మానవ కోణం ఉండే విద్యా విధానాన్ని పటిష్టం చేయాలని కులమత ఆర్థిక సంబంధం లేకుండా ప్రజలందరికీ ఉచిత విద్యను అందించాలని మాజీ మావోయిస్టు చేసిన సూచనలను కచ్చితంగా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరుస్తామని తెలిపారు..

2004 సంవత్సరంలో పీపుల్స్ పార్టీతో కాంగ్రెస్ ప్రభుత్వం చర్చలు జరిపి వారిచ్చిన 104 అంశాలపై కోనేరు రంగారావు కమిటీ వేసి ఆ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా 94 అంశాలను చట్టం చేసి అమలు పరిచాము. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు కావడం లేదు కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రాగానే కోనేరు రంగారావు కమిటీ ఇచ్చిన నివేదికను కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. జీవితాలను, ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సమాజం బాగుపడాలని పోరాటం చేసి అనేక కారణాల ద్వారా జనజీవన స్రవంతిలోకి వచ్చిన ఉద్యమకారులపై ఉన్న కేసులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమీక్ష చేసి పూర్తిగా ఎత్తివేస్తామని, వారిని అదుకుంటామన్నారు. బహుళ జాతి కంపెనీలను కట్టడి చేసి గ్రామాల్లో చిన్న తరహా పరిశ్రమలు తీసుకువచ్చి యువత ఉపాధి కల్పించాలని కొరియా వారి శాస్త్రీయమైన ఆలోచనలు కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయని, అసమానతలు, అవమానాలు లేని సమాజం నిర్మాణం జరుగుతుందని ప్రజల సంపద ప్రజలకే పంచబడాలని ఆశించి మాజీ మావోయిస్టులు చేసిన 12 సూచనలను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కచ్చితంగా అమలు చేస్తామని సూచించారు. తెలంగాణ సమాజం బాగుపడాలని సమసమాజ నిర్మాణం జరగాలని మేము చేసిన సలహాలు సూచనలను కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అమలు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందురిచితే కాంగ్రెస్ గెలుపు కోసం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నాయకత్వంలో పని చేస్తామని మాజీ మావోయిస్టు నేత హరి భూషణ్ మీడియాకు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సీఎల్పీ నేతబట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా సంఘీభావం తెలపడానికి ఉత్తర తెలంగాణ ప్రాంతం నుంచి మాజీ మావోయిస్టులు ఉప్పలపాడు గ్రామానికి వచ్చి సంఘీభావం ప్రకటించారు. నాలుగు నెలలు జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఉపయోగపడే అంశాలను అమలు చేయాలని కొన్ని సలహాలు సూచనలు ఇవ్వడానికి వచ్చినట్లు మాజీ మావోయిస్టు నాయకుడు హరి భూషణ్ విలేకరులకు వెల్లడించారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే ఊరుకోం

- **వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీనివాస్**
- **కూలీలు కన్నెర చేస్తే బిజెపి గద్దె దిగాల్సిందే**
- **డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దీన్**

**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్ :** ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తే సహించేది లేదని, కూలలతో పెట్టుకుంటే కూలిపోవటం తజ్జమని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీను, జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ అన్నారు. స్థానిక తిరుమలాయపాలెం పిండిపోలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథక పనులను పరిశీలించారు, అనంతరం ఉపాధి హామీ పనుల కార్మికులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని నెరవేరియం చేసే దానికోసం బిజెపి ప్రభుత్వం చూస్తుందని దానికోసమే బడ్జెట్లో నిధులు తగ్గించారని వారి సందర్భంగా తెలియజేశారు. యూపీఏ గవర్నమెంట్ లో 40 కోట్ల మంది ఉపాధి హామీ పథకంలో పని చేశారని, 15 కోట్ల మంది పనిచేస్తున్నారని వారు చెప్పారు. బెంగాల్ లాంటి గ్రామాల్లో ఉపాధి హామీ పథకం రద్దు చేశారని రేపు ఇదే దేశవ్యాప్తంగా చేయబోతున్నారని అందుకే జాగ్రత్తగా ఉండాలని వాళ్లు హెచ్చరించారు. ఉపాధి హామీ పథకం యూపీ గవర్నమెంట్ లో సిపిఎం పోరాట ఫలితంగా వచ్చిందని వాళ్ళు ఈ సందర్భంగా గురి చేశారు. చేయకపోతే ఈ పథకం చేయి జారిపోతుంది అని అందుకే కూలీలు కన్ను ఎర్రజేసి బిజెపి గవర్నమెంట్ ఈ సందర్భంగా వాళ్లు పిలుపునిచ్చారు. కులాలతో పెట్టుకుంటే పతనం ఖాయమని ఈ సందర్భంగా వారు బిజెపి గవర్నమెంట్ హెచ్చరించారు. భవిష్యత్తులో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే పోరాటాల్లో వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 26వ తారీఖున మండల కేంద్రాల ముందు ధర్నాలు జరుగుతున్నాయని, ఈ తిరుమలయపాలెం మండలం కూడా 26వ తారీకున జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో వ్యవసాయ కూలీలు, కార్మికులు పేదలు పాల్గొనని సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెవిపీఎస్ కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నెర్సుల వెంకటేష్, కొమ్ము వెంకన్న, బచ్చలకూర రాములు, రాము, నాగాటి సురేష్, పప్పుల ప్రసాద్, పప్పుల ఉపేందర్, పిట్టల పాపారావు పాల్గొన్నారు.



## జేఈఈ ఫలితాల్లో తెల్దారుపల్లి విద్యార్థి సత్తా

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన భూక్య నాగరాజు జేఈఈ మెయిన్స్ బీఆర్కు ఫలితాలలో ఎస్టీ విభాగంలో ఆల్ ఇండియా 1599వ ర్యాంకు సాధించాడు. నాగరాజు పదవ తరగతి వరకు మణుగూరు గురుకుల పాఠశాలలో చదివి పదవ తరగతి ఫలితాల్లో 10 జిపిఏ సాధించాడు.ఇంటర్ లక్ష్మీదేవిపల్లి మండలం లోని సోషల్ వెల్ఫేర్ లో చదివి జేఈఈ మెయిన్స్ ఫలితాలలో మెరుగైన ర్యాంకు సాధించాడు.ఈ సందర్భంగా నాగరాజును ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు,గ్రామ పెద్దలు తమ్మినేని వెంకట్రావు, కోటేశ్వరరావు, సర్పంచ్ సిద్ధినేని కోటయ్య,జాలారు సంగయ్య, జక్కంపూడి కృష్ణ తదితరులు అభినందించారు.






# ప్రశాంతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

## ఆధునిక వైద్య సేవల్లో అగ్రస్థానం

### అత్యుత్తమ వైద్య బృందంతో సేవలు

### ప్రశాంతి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ భరత్‌బాబు కేసోజు..

వనం నాగయ్య, కెరటం న్యూస్

'జనరల్ మెడిసిన్ విభాగంతో పాటు 'గుండె జబ్బులు, షుగర్, విషజ్వరాలు, బీపీ, పాయిజనింగ్, పక్షవాతం, టీబీ, పాముకాటు, తేలుకాటు, తలనొప్పి, ఫిట్స్, దయాలసిస్, ఆస్తమా, ఎమర్జెనీ, న్యూరో విభాగం, నెఫ్రాలజీ విభాగం, యూరాలజీ విభాగం, లాప్రోస్కోపిక్ సర్జరీ, ఆర్థో విభాగానికి సంబంధించి ఖమ్మంలోని పాత ఎల్ఐసీ ఆఫీసు ఎదురుగా ఉన్న రోడ్డు నెహ్రూ నగర్‌లోని ప్రశాంతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రముఖ వైద్యులు, ప్రశాంతి హాస్పిటల్స్ అధినేత డా.భరత్ బాబు కేసోజు అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డా.భరత్ బాబు కెరటం న్యూస్‌కు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెల్లడించిన వివరాలు ఆయన మాటల్లోనే...



## ప్రశాంతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో సకల వైద్య సేవలు

ప్రశాంతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో సకల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని డా.భరత్‌బాబు కేసోజు తెలిపారు. ముఖ్యంగా న్యూరో విభాగానికి సంబంధించి తలలో నీరు చేరుట, తలలో కణుతులు, రక్తం గడ్డ కట్టడం, మెడనరాలు, నడుం నొప్పి, తలతిరుగుట, తలకు సంబంధించిన సమస్యలు,.. వెన్నుపూస నొప్పి, వెన్నుపూస సర్జరీ, నెఫ్రాలజీ విభాగానికి సంబంధించి అక్యూట్ కిడ్నీ ఫెయిల్యూర్, క్రానిక్ కిడ్నీ ఫెయిల్యూర్, పాము కాటు వల్ల కలిగే కిడ్నీ ఫెయిల్యూర్‌తో పాటు అధునాతనమైన నెఫ్రాలజీ ఐసీయూ సౌకర్యం, కిడ్నీ వ్యాధులకు సంబంధించిన ఎమర్జెన్సీ ట్రీట్ మెంట్..యూరాలజీ విభాగానికి సంబంధించి ఆపరేషన్ లేకుండా రాళ్ల కీహోల్ ద్వారా తొలగించుట..ఆపరేషన్ లేకుండా మూత్ర నాళంలోని రాళ్లను బ్లాస్టింగ్ చేయడం..కిడ్నీలోని రాళ్లకు లేజర్ చికిత్స..ఎంఎస్ జనరల్ లాప్రోస్కోపిక్ సర్జరీకి సంబంధించి..శరీరంలో కణుతులు, గడ్డలు, పుండ్లు, మచ్చలు, అపెండిసెక్టమీ, గాల్ బ్లాడర్‌లో రాళ్లు, కామెర్లు, మలబద్ధకం, ఫైల్స్, ఫిస్టులా, హెర్నియా, హైడ్రోసిల్, థైరాయిడ్, ఎంఎస్ ఆర్థో విభాగానికి సంబంధించి ఆర్థో యాక్సిడెంట్, ట్రామా కేర్, జాయింట్ రీప్లేస్ మెంట్, స్పైన్, డిస్క్ సమస్యలు, తదితర విభాగాల్లో అత్యుత్తమ నైపుణ్యం కలిగిన వైద్య బృందం ప్రశాంతి హాస్పిటల్‌లో నిరంతరం 24గంటల పాటు రోగులకు అందుబాటులో ఉంటారని డా.భరత్‌బాబు కేసోజు అన్నారు.

## క్రిటికల్ కేసులు, ఎమర్జెన్సీ కేసుల వైద్యంలో టాప్..

ఖమ్మం జిల్లా వైద్య రంగంలో ప్రశాంతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అతితక్కువ ధరలకు అధునాతన వైద్యం అందిస్తూ ప్రధానంగా క్రిటికల్ కేసులు, ఎమర్జెన్సీ కేసుల వైద్యంలో అత్యాధునిక

# పేదలకు అతితక్కువకే వైద్యం: డా.భరత్‌బాబు, ఎండీ, జనరల్ మెడిసిన్

**తమ హాస్పిటల్‌లో పేదలకు అతి తక్కువకే ఖరీదైన వైద్యం అందిస్తున్నామనీ, నిస్వార్థమైన, లాభాపేక్షలేని వైద్యాన్ని ప్రజలకు పంచుతూ, వృత్తినే దైవంలా భావించి తాము అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందిస్తూ ప్రజావైద్యంలో అందరి కన్నా ముందు వరుసలతో ఉన్నామని ప్రముఖ ఎండీ, జనరల్ మెడిసిన్ వైద్యులు డా. భరత్‌బాబు అన్నారు. తమ హాస్పిటల్‌కు వచ్చే రోగుల ఆరోగ్యమే మాకు ప్రధానమనీ, లాభం, డబ్బు సంపాదన ముఖ్యం కాదన్నారు.**



పద్ధతుల్లో వైద్యం అందిస్తూ అందరి మన్ననలూ అందుకుంటూ ఒక ప్రభంజనం సృష్టిస్తోందని ప్రముఖ ఎండీ, జనరల్ మెడిసిన్ వైద్యులు డా. భరత్‌బాబు కేసోజు అన్నారు. తమ హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్య సేవలు అందరికీ అందుబాటు ధరల్లో ఉంటూ పేదలకు ఆరోగ్యం పంచుతున్నామని అన్నారు. లాభాపేక్ష లేకుండా అన్ని వర్గాలకు తమ హాస్పిటల్‌లో అత్యంత ఖరీదైన వైద్యాన్ని సైతం తక్కువ ధరకే అందిస్తూ ప్రజా వైద్యశాలగా గుర్తింపు పొందామన్నారు. ఖమ్మం జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు అతితక్కువ ఖర్చులో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.

## నెఫ్రాలజీ, లాప్రోస్కోపిక్, న్యూరో విభాగాల్లో ఆధునిక వైద్యం..

లాప్రో స్కోపి జనరల్ సర్జన్ విభాగాల్లో తమ హాస్పిటల్ అద్భుతమైన సేవలు అందిస్తూ ముందడుగు వేస్తోందన్నారు. రొమ్ము సమస్యలు, గర్భసంచి, అండాశయంతో పాటు ఆర్థోపెడిక్, ట్రామా, వెన్నుముక, కీళ్లమార్పిడీ, తదితర న్యూరో కేసులకు సంబంధించి అందరికీ వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. పేదలకు అతితక్కువ ధరలకే తమ హాస్పిటల్‌లో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఖమ్మం నగరంలో ఇప్పటికే సుచరితమైన ఆస్పత్రిగా ప్రశాంతి హాస్పిటల్ మంచి పేరు సంపాదించామన్నారు. ఉమ్మడి జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ అగ్రస్థానంలో కొనసాగుతున్నామని తెలిపారు.